


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

జూన్ 12 - 18 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 19 | పేజీలు : 8




## యువతకు సామాజిక బాధ్యతలను అలవరచాలి

### బిసిడిఇ చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి

ఏయూ న్యూస్, జూన్ : రాష్ట్ర యువతలో విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవరచే దిశగా పనిచేయాలని ఆంధ్ర ప్రదేశ్ బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. జూన్ 16న ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం సమావేశ మందిరంలో ఏయూ కళాశాలలు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వంలో ప్రజలకు భాగం చేయడం ఎంతో అవసరమన్నారు. ప్రతీ కళాశాలలో బిసిడిఇ కోఆర్డినేటర్‌ను, స్టూడెంట్ అంబాసిడర్లను ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డఇ యువతకు అందించే నిజమైన ఆస్తిగా విద్యను భావిస్తూ, దీనికోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నార న్నారు. విద్య, వైద్యం ముఖ్యమంత్రికి ఇష్టమైన అంశాలన్నారు. వలంటీర్ వ్యవస్థ, సచివాలయాలు ఏర్పాటు చేసి గామస్థాయిలో పరిపాలన తీసుకువెళ్లిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికే దక్కుతుందన్నారు. దీనిని నేడు దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలుకు సిద్ధమవుతున్నాయన్నారు. ప్రజల వద్దకు నేడు సేవలు చేరువయ్యాయన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక ప్రగతిలో భాగం చేయాలన్నారు. విద్య మంచి వ్యక్తిత్వాన్ని అందిస్తుందని సమాజం ఆశిస్తోం దన్నారు. తప్పటడుగు వేసే యువతను సరిదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు. త్వరలో కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించి బోర్డ్ ఆశయాలు, కార్యాచరణ వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ కె.శ్రీనివాస రావు, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, వి.విజయలక్ష్మి, సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, బిసిడిఇ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్, బిసిడిఇ సెక్రటరీ, సిఇఓ ఆచార్య ఎం.ఎల్.ఎస్ దేవ్ కుమార్ పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, కృష్ణమంజరి పవార్, హరి, అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ మహిళ క్రికెట్ పోటీల విజేత మద్రాస్ యూనివర్శిటి




ఏయూ న్యూస్, జూన్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ మహిళా క్రికెట్ టోర్నమెంట్ ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైధానంలో

తరువాయి 2లో

ద్వితీయ స్థానంలో ఎంజీ యూనివర్సిటీ
మూడో స్థానంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ
నాలుగో స్థానంలో నిలిచిన ఏయూ
బహుమతులు అందజేసిన బీడీసీఈ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి



## ఏయూతో సైనిక్ వెల్ఫేర్ ఎంఓయూ

### ఒప్పంద ప్రతాలపై సంతకాలు చేసిన సంస్థల ప్రతినిధులు




ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కేంద్రీయ సైనిక్ బోర్డుకు అనుబంధంగా పనిచేసే రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. అర్హులైన విశ్రాంత సైనికోద్యోగులకు బిపిఇడి డిగ్రీలను అందించే దిశగా ఈ ఒప్పందం చేసుకున్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అదికారి కెప్టెన్ డాక్టర్ పి.సత్య ప్రసాద్‌లు సంతకాలు చేశారు. సైనికోద్యోగులు

తరువాయి 2లో

## ఏయూతో మహాబోధి సొసైటీ ఎంఓయూ




ఆంధ్రవిశ్వవిద్యాలయం బెంగళూరుకు చెందిన మహా బోధి సొసైటీ అవగాహన ఒప్పందం చేసుకుంది. శుక్రవారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మహాబోధి సొసైటీ జనరల్ సెక్రటరీ బౌద్ధ భిక్షువు ఆనంద సంతకాలు చేశారు. అనంతరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూలో మెడిటేషన్, ధమ్మ సెంటర్‌ను మహాబోధి సొసైటీ ఏర్పాటు చేస్తుంది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులను అందించే విధంగా సిలబస్‌ను రూపొందించాలని సూచించారు. శాంతిని పెంపొందించే

తరువాయి 2లో

## బాధ్యతాయుత పౌరులుగా రాష్ట్ర యువత ఎదగాలి

### బీసీడీఈ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి




**ఏయూ న్యూస్, జూన్ :** బాధ్యతా యుత పౌరులుగా రాష్ట్ర యువత ఎదగాలని బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్(బిసిడి ఇ) చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ అర్ధశాస్త్ర విభాగం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశం లో ఆయన పాల్గొని విద్యార్థులనుద్దే శించి ప్రసంగించారు. నేడు

తరువాయి 8లో

# యువతలో క్రమశిక్షణ, మంచి నడవడిక పెంపొందించాలి : బీసీడీఇ ఛైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ఏయూ న్యూస్, జూన్ : రాష్ట్ర యువతలో విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక పెంపొందించే దిశగా పనిచేస్తామని బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బిసిడిఇ) ఛైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యువతకు మంచి భవిష్యత్‌ను అందించడం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ సంక్షేమం, విధానాలపై ప్రజల నుంచి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు స్వీకరించి నివేదికను అందిస్తామన్నారు. సమాజంతో అనుసంధానం చేస్తూ యువతను పనిచేసే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అందించిన వివరాలు, నివేదిక ఆధారంగా అవసరమైతే ప్రభుత్వ విధానాల రూపకల్పనలో సైతం మార్పులు తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రజల మేలుకోరుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వీటిని ప్రజలకు



చేరువ చేయడం గ్రామ సచివాలయాలతో సాధ్యపడిందన్నారు. వీటి అమలును, ఉపయోగితను పర్యవేక్షించడానికి, అవసరమైన అభిప్రాయ సేకరణను విద్యార్థులు చేపడతారన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా వీరు పనిచేస్తారన్నారు. విశ్వవిద్యాలయాల సహకారంతో మంచి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టాన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం మెరుగవుతాయన్నారు. ఏయూ బిసిడిసి సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ సమాజసేవను విద్యలో భాగం చేయడం జరుగుతుందన్నారు. సమాజంతో అనుసంధానంగా యువత గ్రామాలలో పనిచేయాలన్నారు. సంస్థ సిఇఓ ఆచార్య ఎం.ఎల్.ఎస్ దేవ్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా క్రికెట్ పోటీల విజేత మద్రాస్ యూనివర్సిటీ

▶▶ మొదటి పేజీ తరువాయి

జూన్ 16న ముగిసాయి. మొదటి స్థానంలో యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ 8 వికెట్లు విజయం సాదించగా, ఎం.జి యూనివర్శిటి ద్వితీయ స్థానంలో నిల్చింది. మూడవ స్థానంలో ఆదికవి నన్నయ్య యూనివర్శిటి 4 వికెట్లు తేడాతో ఆంధ్రాయూనివర్శిపై విజేతగా నిల్చింది. దీంతో ఏయూ నాలుగో స్థానంలో నిలిచింది. ఈ నాల్గు జట్లు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి మహిళా క్రికెట్ పోటీలకు క్వాలిఫై అయ్యాయి. ఏపీ కమ్యూనిటీ దవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి రామ్ముమార్ రెడ్డి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, విధేయతతో పాటు, సామాజిక సేవ కూడా అవసరమన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈపోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన జట్టు ప్రతినిధులను అభినందించారు. మహిళలు క్రికెట్‌లో రాణించడం ప్రశంసనీయమని తెలిపారు. ఎంతో చక్కగా ఐదు రోజులు పోటీలు నిర్వహించిన ఘనత ఆంధ్రా యూనివర్సిటీ సాధించిందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని వైఎస్ఆర్ క్రికెట్ పోటీలు నిర్వహించామన్నారు. ఈపోటీలు ఆంధ్రాయూనివర్శిటీ విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి క్రిష్ణమోహన్, ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్, విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య షారోన్‌రాజు, ఆచార్య ఎన్.ఎ.డి పాల్, డాక్టర్ క్రిష్ణారెడ్డి, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ వాసుదేవరాజు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ వై.శ్రీనివాసరావు, సీనియర్ క్రికెట్ ప్లేయర్ గోవింద్, ఎ. శ్రీనివాసరావు, వివిధ యూనివర్శిటీ మేనేజర్లు, కోచ్లు, ఎం.పి.ఇడి విద్యార్థులు పరిశోధకులు పాల్గొన్నారు.

ఉదయం ఎం.జి యూనివర్శిటికి కి యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ జట్లు పోటీపడ్డాయి. టాస్ గెల్చిన ఎం.జి యూనివర్శిటి బ్యాటింగ్ ను ఎన్నుకుంది. 19.5 ఓవర్లు ఆడి 10 వికెట్లు నష్టానికి 126 పరుగులుచేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన యూనివర్శిటీ ఆఫ్ మంద్రాస్ 18.5 ఓవర్లుఆడి 2 వికెట్లు నష్టానికి 127 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్ ను మాజీ రంజీ కెప్టెన్, సౌత్ జోన్ ప్లేయర్ మెంబర్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఆర్‌వి. సీహెచ్ ప్రసాద్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్ పాల్గొని మ్యాచ్ ను ప్రారంభించారు. మరో మ్యాచ్ ఆంధ్రామెడికల్ కళాశాల క్రీడా మైదానంలో ఏయూ జట్టుకు ఆదికవి నన్నయ యూనివర్శిటి జట్టు జరిగింది. టాస్ గెల్చి ఏయూ మహిళా జట్టు బ్యాటింగ్ ఎన్నుకుంది. 200 ఓవర్లు ఆడి 5 వికెట్లు నష్టానికి 113 పరుగులు చేయగా ఆదికవి నన్న య్య యూనివర్శటి 18.2 ఓవర్లు ఆడి 6 వికెట్లు నష్టానికి 114 పరుగులు చేసారు. ఈ మ్యాచ్లో 4 వికెట్లుతో నన్నయ్య యూనివర్శిటీ విజేతగా నిల్చింది.

## ఏయూతో సైనిక్ వెల్ఫేర్ ఎంఓయూ

▶▶ మొదటి పేజీ తరువాయి

పదవీ విరమణ చేసిన తరువాత నూతన ఉపాధి అవకాశాలను సాధించడానికి ఈ సర్టిఫికేట్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, కల్నల్ వెంకట గణపతి, కమాండర్ ఎం.ప్రేమంజిత్ మెహతా, ఫృధ్వీఠాకూర్, వినిత్ కుమార్, విజయ్ యాదవ్, ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూతో మహాబోధి సొసైటీ ఎంఓయూ

▶▶ మొదటి పేజీ తరువాయి

దిశగా పనిచేయాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న ప్రగతిని వివరించారు. బౌద్ధ భిక్షువు ఆనంద మాట్లాడుతూ బౌద్ధం అనేక సమస్యలకు పరిష్కారాన్ని చూపుతుందన్నారు. సాంకేతికతను సమాజ ఉపయుక్తంగా వినియోగించాలని, వినాశనానికి ఉపయోగించరాదన్నారు. బుద్ధిని కాలంలోనే బౌద్ధం విశాఖకు చేరిందన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని బౌద్ధ ఆరామాలు, ఆనవాళ్లు ఏపి, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఏయూతో సంయుక్తంగా డిప్లమో, పిహెచ్‌డిలను అందించే దిశగా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రధాన బౌద్ధ బిక్షువు భంతె కస్సప, బౌద్ధ భిక్షువలు ధర్మపాద, సిద్దానంద, మహాబోధి సొసైటీ నుంచి విజయకుమార్, మాజీ డీజీపీ ఆంజనేయ రెడ్డి, ఏయూ ఆంత్రపాలజీ విభాగ ఆచార్యులు పి.డి సత్యపాల్, డాక్టర్ ఎం.శ్రీనివాస్, వియత్నాం బౌద్ధ పరిశోధకులు పాల్గొన్నారు.




## క్రమశిక్షణకు మారుపేరు ఏయూ



MARELLA KASI VISWESWARA SHARMA

### ఎం.కాశీ విశ్వేశ్వర శర్మ

**ఏయూ న్యూస్, జూన్ :**

**ఏదేశమేగినా ఎందు కాలుడినా పొగడరా నీతల్లి భూమి భారతిని అన్నట్లు ఎన్ని దేశాలు తిరిగినా, ఎన్ని సంస్థల్లో పనిచేసినా అందుకు కారణం నేను ఏయూలో చదువుకోవడం, అక్కడ నేర్చుకున్న క్రమశిక్షణే కారణం అని సివిల్ ఇంజినీర్ ఎం. కాశీ విశ్వేశ్వర శర్మ అన్నారు. ఈ వారం పూర్వ విద్యార్థితో ఒకమాటలో ఎం.కె.వి. శర్మ గురించి....**

ఎం.కె.వి. శర్మ 1962లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొందారు. తర్వాత 1985లో అలహాబాద్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల (ప్రస్తుతం ఎన్ఐటి) నుండి స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌లో స్పెషలైజేషన్‌తో సివిల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. గ్రాడ్యుయేషన్ తరువాత 1962లో ఢిల్లీలోని సెంట్రల్ వాటర్ కమిషన్ ఉద్యోగంలో చేరారు. సీడబ్ల్యుసీలో ఉన్న సమయంలో, పశ్చిమ బెంగాల్‌లోని జల్ధక హెచ్-ఇ పాజెక్ట్, జవహర్ సాగర్ ప్రాజెక్ట్ వంటి ప్రధాన నీటిపారుదల, పవర్ ప్రాజెక్టు డ్యామ్‌లు, పవర్ హౌస్‌లు, అనుబంధ పనుల వివరణాత్మక డిజైన్లలో పనిచేశారు. రాజస్థాన్‌లో, సీడబ్ల్యాసీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 1970లో సంస్థను విడిచి పెట్టి, సీనియర్ డిజైన్ ఇంజనీర్‌గా అలహాబాద్‌లోని త్రివేణి స్ట్రక్చరల్స్ లిమిటెడ్ (ఎ గవర్నమెంట్ అండర్ టేకింగ్)లో చేరారు మరియు అక్కడ 1993 వరకు పనిచేశారు. అక్కడే డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. డిజైన్ మరియు ఇంజనీరింగ్ హెడ్.

త్రివేణి స్ట్రక్చరల్స్ లిమిటెడ్‌లో దాదాపు 23 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించారు. భారతదేశం, విదేశాలలో డ్యామ్‌లు మరియు బ్యారేజీలలోని హైడ్రాలిక్ గేట్స్ మరియు పెన్‌స్టాక్స్, మైక్రోవేవ్ మరియు ట్రాన్స్‌మిషన్ టవర్లు, ప్రెజర్ వెసెల్స్ మరియు ఇండస్ట్రియల్ బిల్డింగ్ వంటి ప్రధాన నిర్మాణ పనుల రూపకల్పన, ఇంజనీరింగ్ పనుల్లో పూరిగా నిమగ్నమయ్యారు. థర్మల్ ప్లాంట్లు, ఉక్కు పరిశ్రమ. డిజైన్, ఇంజనీరింగ్ విభాగం అధిపతిగా, ఇంజినీర్ల బృందానికి అధిపతిగా పనిచేసి మార్గనిర్దేశం చేసే బాధ్యత తీసుకున్నారు.

**ప్రధాన పనులలో కొన్ని:**

శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే క్రెస్ట్ గేట్ల రూపకల్పన, సింగ్రోలి థర్మల్ ప్లాంట్ (ఎన్‌టీపీసీ), నైనిటాల్, జోషిమత్ వద్ద రోప్‌వేల నిర్మాణానికి భవనాలు, టవర్లు రూపకల్పన చేశారు.

టీహెచ్‌డీసీ సంస్థ డిప్యూటీ జనరల్ ఇంజినీర్‌గా పనిచేసి 2001లో జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2004 వరకూ కన్సల్టెంట్ డిజైనర్‌గా కొనసాగారు. జీఎం టీమ్‌ను మార్గనిర్దేశం చేయడంలో పూర్తి బాధ్యత వహించారు. ప్రపంచంలోని 4వ ఎత్తైన ఎర్త్, రాక్‌ఫిల్ డ్యామ్‌లు, ప్రతిష్టాత్మకమైన టెహ్రీ డ్యామ్ ప్రాజెక్ట్ రూపకల్పనలో ఈయన కృషి ఎనలేనిది. ఈ ప్రాజెక్ట్‌లో ఒక ప్రత్యేక లక్షణం ఏమిటంటే, దాదాపు 50% సంభావ్య గరిష్ఠ వరద(టీఎంఎఫ్‌ను విడుదల చేయడానికి 4 సంఖ్యల షాఫ్ట్ స్పిల్‌వేలను నిర్మించారు. 200 ఎండబ్ల్యూ హెడ్ కింద పని చేస్తోంది. 2006-07లో 1000 మెగా వాట్ల భూగర్భ పవర్ హౌస్ ప్రారంభించారు.

ప్రభుత్వ సర్వీస్ నుండి పదవీ విరమణ చేసిన తర్వాత, 2004-10 వరకు జయప్రకాష్ అసోసియేట్స్‌లో డిజైన్ కన్సల్టెంట్‌గా పనిచేశారు. 2011లో ప్రారంభించబడిన 1000 మెగా వాట్ల కార్చమ్ వాంగ్టూ హెచ్-ఇ ప్రాజెక్ట్ కోసం వివరణాత్మక డిజైన్‌లు, నిర్మాణ డీఆర్‌జిఎస్ జారీకి బాధ్యత వహించారు. ఇందులో పాల్గొన్న ఇంజనీర్ల బృందానికి మార్గనిర్దేశం చేశారు. 90ఎం. కాంక్రీట్ డ్యామ్, ఇన్‌టేక్‌లు, పెద్ద సైజు భూగర్భ అవక్షేపణ గదులు, 17 కిలోమీటర్ల పొడవైన హెడ్ రేస్ టన్నెల్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

2010 నుండి, ప్రభుత్వ,పబ్లిక్‌సెక్టార్, ప్రైవేట్ హైడ్రో పవర్ డెవలపర్‌లకు కన్సల్టెంట్‌గా పనిచేశారు.

శర్మ పనిచేసిన కమిటీలు

నాగార్జున సాగర్ డ్యామ్ కోసం "డ్యామ్ సేఫ్టీ కమిటీ" సభ్యుడుగాను, టెహ్రీ హైడ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (1) లిమిటెడ్ కోసం "టెక్నికల్ అడ్వైజరీ కమిటీ" సభ్యుడుగాను పనిచేశారు. వీటితో పాటు కోల్ డ్యామ్ (ఎన్‌టీపీసీ) కి "ప్యానెల్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్" సభ్యుడు , ప్రాజెక్ట్ ప్రారంభ కమీషన్, వారి "తపోవన్" ప్రాజెక్ట్ కోసం కన్సల్టెంట్‌గా సహాయం చేసారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ఉహ్లా హెచ్-ఇ ప్రాజెక్ట్‌కు "ప్యానెల్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్" సభ్యుడుగాను, ప్రైవేట్ హైడ్రో పవర్ డెవలపర్ అయిన "గ్రీంకో ఎనర్జీస్ లిమిటెడ్"కి కన్సల్టెంటగాను సేవలందించారు. గత 60 సంవత్సరాలలో ఈయన భారతదేశంతో పాటు పలు విదేశాలలో ప్రధాన హైడ్రో పవర్ ప్రాజెక్టుల రూపకల్పనలో పాలుపంచుకున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌లో భవన నిర్మాణానికి తన సహకారం అందించానని, అలాగే తాను చదివిన ఏయూలో చదువుతున్న విద్యార్థులకు తన వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. నాకు చదువు చెప్పిన గురువులకు ఎల్లప్పుడూ విధేయుడినై ఉంటాను.

# జియో ఇంజనీరింగ్ విభాగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

## గెయిట్ సంస్థతో సింగపూర్‌లో చర్చలు



**ఏయూ న్యూస్, జూన్** :ఆంధ్రవిశ్వవిద్యాలయం జియో ఇంజనీరింగ్ విభాగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదన చేస్తూ సింగపూర్‌కు చెందిన గ్రీన్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీ(జిఏఐటి) సంస్థతో ఏయూ చర్చలు జరిపింది. ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య వజీర్ మహ్మద్ దీనిలో భాగంగా ఇటీవల సింగపూర్‌లోని గెయిట్ కార్యాలయాన్ని సందర్శించారు. గత నెలలో ఏయూతో గెయిట్ సంస్థ ఎంఓయూ చేసుకుంది. దీనిలో భాగంగా సింగపూర్‌లో పర్యటించిన ఆచార్య వజీర్ మహ్మద్ సంస్థ గ్లోబల్ సిఈఓ సౌరవ్ జె బన్సాల్‌తో సమావేశమయ్యారు. పర్యావరణ సమస్యలు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై ప్రధానంగా రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయి. దీనిలో భాగంగా ఏయూ సంయుక్త పరిశోధనలు నిర్వహించే దిశగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ఆచార్య వజీర్ మహ్మద్ సూచించగా దీనికి గెయిట్ సంస్థ గ్లోబల్ సిఈఓ సౌరవ్ జె బన్సల్ ఆసక్తి వ్యక్తం చేశారు. జియో ఇన్ఫర్మేటిక్స్-రిమోట్ సెన్సింగ్ రంగాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడం వలన వాస్తవిక సమాజానికి, పరిశ్రమలకు అవసరమైన పరిశోధనలు నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా రెండు సంస్థల భాగస్వామ్యం, సహకారం పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి, నూతన రంగాలలో పరిశోధనలు జరపడానికి ఈ భాగస్వామ్యం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సైనికోద్యోగుల శ్రమదానం



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజ నీరింగ్ కళాశాల మైదానంలో సైనికోద్యోగులు శ్రమదానం కార్య క్రమం నిర్వహించారు. ఏయూలో ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీలో కోర్సును చేస్తున్న సుమారు 50 మంది నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. ఏయూ మైదానానికి ఆనుకుని ఉన్న టేకు తోటలో ఉన్న వ్యర్థాలను వీరు ఏరివేసి శుభ్రం చేశారు. పదవీ విరమణ తరవుతా తమకు నూతన జీవితాన్ని, ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఏయూ చూపుతున్న చొరవ తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా సైనికోద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయంలో చదువుకుని సర్టిఫికేట్లు పొందుతున్న తామంతా తమవంతు సహాయాన్ని ఏయూకు అందించాలని నిర్ణయించామన్నారు. ఈ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది ఏయూకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏయూ రక్షణ రంగాల కార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.





# డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు

## విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్‌లు నోడల్ అధికారులుగా కార్యాచరణ



**ఏయూ న్యూస్, జూన్** : రాష్ట్ర వ్యాప్తంగా బిఏ, బికాం, బిఎస్సీ కోర్సులను అభ్యశిస్తున్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందించే దిశగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రత్యేక ప్రణాళిక సిద్దం చేసింది. దీనిని అమలు చేసే దిశగా జూన్ 14వివిధ విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్‌లతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య కె. హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఇంటర్న్‌షిప్‌లు అందించడం తమ లక్ష్యమన్నారు.

రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో రెండు విధాలుగా ఇంటర్న్‌షిప్‌లు కల్పన చేయాలన్నారు. ఆర్‌టిసి, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ వంటి ప్రభుత్వ శాఖలతో పాటు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్‌లు, ఆక్వారంగం, వాణిజ్య సంస్థలు, పరిశ్రమల్లో విద్యార్థుల విద్యార్హతలకు అనుగుణంగా ఇంటర్న్‌షిప్‌లు కల్పన చేయడం దీని లక్ష్యంగా తెలిపారు. ప్రతీ డిగ్రీ కళాశాలలో ఒక సమన్వయకర్తను ఏర్పాటు చేయాలని, వారి కళాశాల విద్యార్థుల అవసరాలను వారు జిల్లా స్థాయి కమిటీకి నివేదించాలన్నారు. వీటి ఆధారంగా విద్యార్థుల ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా ఇంటర్న్‌షిప్‌లు అందించే దిశగా కృషి జరగాలన్నారు. మూడేళ్ల డిగ్రీ కోర్సు చేసేవారికి రెండు నెలల ఇంటర్న్‌షిప్‌ను, ఆనర్స్ చేసే వారికి చివరి సెమిస్టర్ ఆరునెలల కాలం ఇంటర్న్‌షిప్ అందించే దిశగా కృషి జరుగుతోందన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## తెలుగు విభాగంలో రామాంజనేయులుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయం తెలుగు విభాగంలో పోట్ల రామాంజనేయులుకు డాక్టరేట్ లభించింది. ఆచార్య జర్రా అప్పారావు పర్యవేక్షణలో శాఖమూరి శ్రీనివాసరావు బాల సాహిత్యం, పరిశీలన అనే అంశంపై రామాంజనేయులు చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో రామాంజనేయులకు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగంలో జి. విష్ణుప్రియకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగంలో జి.విష్ణుప్రియకు డాక్టరేట్ లభించింది. న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగం హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.వి.లక్ష్మణరావు పర్యవేక్షణలో సిస్టమేటిక్ స్టడీస్, ఆఫ్ స్ట్రక్చరల్ మాగ్నటిక్ మరియు ఎలక్ట్రిక్ ప్రాపర్టీస్ ఆఫ్ ఎఎల్, సీఆర్, ఎఎల్/సీఆర్ సబ్‌స్టిట్యూట్ ఎన్‌జెడ్‌సీఓ నానో ప్రోపర్టీస్ పై చేసిన పరిశోధనకు గాను విష్ణుప్రియకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ విష్ణుప్రియకు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందనలు తెలిపారు.

## జియాలజీ విభాగంలో విజయకుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూన్** : ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో పరిశోధక విద్యార్థి గుండాల విజయ కుమార్‌కు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆచార్య తానికొండ వినోద రావు పర్యవేక్షణ లో హైడ్రోజియో కెమికల్ క్యారెక్టర్ రీజషన్ అండ్ ఆక్విఫెర్ పుల్నేరబిలిటీ అసెస్మెంట్ స్టడీస్ ఇన్ కాకినాడ రీజియన్, ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జీడి ప్రసాదరెడ్డి విజయకుమార్‌కు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.




# నాడు నేడుతో హాస్టళ్లకు మహర్దశ

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ కాలేజి బాలికా విద్యార్థులకు 4 బ్లాకులతో కూడిన వసతి గృహం నిర్మించారు. వీటికి సావిత్రిబాయి పూలే (యు.జి), కల్పనా చావ్లా(పి.జి.) మేరీ క్యూరీ(ఎన్.బి) మదర్ థెరిస్సా వంటి ప్రముఖుల పేర్లతో ఇంజినీరింగ్ బాలికల హాస్టళ్లు నిర్వహిస్తున్నారు. ఈ నాలుగు బ్లాకులలో 960 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఈ హాస్టళ్లకు చీఫ్ వార్డెన్‌గా ప్రొఫెసర్ కె.దుర్గారాణి వ్యవహరిస్తుండగా మరో ముగ్గురు వార్డెన్ల పర్యవేక్షణలో ఈ వసతి గృహాలు నడిపిస్తున్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు విదేశాల లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. అలాగే వివిధ స్టార్టప్‌లు ప్రతిభ సాధిస్తున్నారు. ఐతే ఈ వసతి గృహం శిథిలావస్థకు చేరుకుంది. గచ్చులకు, శ్లాబు పెచ్చులూడపోతుంది. అలాగే హాస్టల్ పరిశర ప్రాంతాల్లో ముళ్ల పొదలు పెరిగిపో యాయి. దీంతో అప్పుడప్పుడు పాములు సంచరించడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని ముళ్ల పొదలు తొలగింపునకు కూడా చర్యలు చేపట్టారు. ఈ పనులు పూర్తి చేసి అన్ని వసతులతో హాసల్‌ను వినియోగంలోనికి తెచ్చేందుకు యుద్ధప్రాతి పదికను పనులు నిర్వహిస్తున్నారు. ఈ హాస్టల్ ప్రస్తుతం నివాశయెగ్యంగా లేదు. ప్రస్తుతం ఇక్కడ ఉంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు న్నారు. ఈ విషయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డికి విన్నవించుకున్నారు.

ఈ వసతి గృహం పరిశరాలను పరిశీలించాల్సిందిగా ఏయూ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. కిచెన్‌లో శ్లాబ్, కాంక్రీట్ పగిలి వాషరూమ్‌లు దెబ్బతినడం, గోడలకు పెచ్చులూడిపోయి ఫ్లోరింగ్ పగిలిపోయి అధ్వానంగా కనిపిచాయి. ఈ విషయాలతో అంచనా వ్యయాలను సిద్ధం చేసి, ఏయూ వీసీకి నివేదిక అందజేశారు. ఈ మేరకు ఈసీ కమిటీ సమావేశంలో చర్చించి వీటి మరమ్మతులకు నిధులు మంజూరు చేశారు. దీంతో యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ మరమ్మతులు చేసేందుకు శ్రీకారం చుట్టారు.





















# యుద్ధ ప్రాతిపదికన గర్ల్స్ హాస్టల్ మరమ్మతులు




**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం గర్ల్స్ ఇంజినీరింగ్ కళాశాల హాస్టళ్ల మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నాడు, నేడు కార్యక్రమం విశ్వవిద్యాయానికి కూడా వర్తించే విధంగా వీసీ చర్యలు తీసుకున్నారు. నాడు నేడులో భాగంగా ఏయూ ఎగ్జికూటివ్ కమిటీలో హాస్టల్ రిపేరుకు తీర్మాణం చేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయాల హాస్టల్ భవనాలలో మరమ్మతు పనులు చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఈ మేరకు ఏయూ చీఫ్ ఇంజినీర్ ఆర్ శంకరరావు వీటి మరమ్మతులకు ప్రతి పాదనలు చేశారు. ఏయూ ఎగ్జిక్యూటివ్ కమిటీతో చర్చించి మరమ్మతులు చేసేం దుకు నిధులు మంజూరు చేశారు. దీంతో హాస్టల్ మరమ్మతులు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. వంట గది శ్లాబ్ పగుళ్లకు మరమ్మతులు చేస్తున్నారు. అదే విధంగా స్తంభాలు శిథిలావస్తకు చేరుకొని ఇనుప ఊచలు బయటకు కనిపిస్తుండడంతో వాటికి మరమ్మతులు చేసి, స్తంభాలను పునరుద్ధరిస్తున్నారు. హాస్టల్‌లో ఉన్న మరుగుదొడ్ల లోయర్ ఫిక్సింగ్ చేశారు. ఓల్డ్ వాషింగ్ షెడ్ ప్రాంతాన్ని ఫ్లోర్ చిప్పింగ్, తూర్పువైపు ఉన్న మహిళా హాస్టల్ బ్లాక్‌లో పగిలిపోయిన టైల్స్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. గదుల్లో పై కప్పు లీకేజిల పనులు చేపట్టారు. కాంక్రీ ట్ వర్క్ ఇప్పటికే పూర్తి చేశారు. గర్ల్స్ హాస్టల్ సమీపంలో పేరుకు పోయిన ముళ్ల పొదలను జేసీబీతో తొలగి స్తున్నారు. ఈ పనులు చేస్తుండడంతో హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. తమ విజ్ఞప్తులను దృష్టిలో పెటు ్టకొని హాస్టల్ మరమ్మతులు చేపట్టిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ గర్ల్స్ వసతి గృహంలో నాలుగు బ్లాకులు ఉన్నాయి. ఇందులో యూజీ బ్లాకులో 96 గదులు, నాలుగు కామన్ హాళ్లు ఉన్నాయి. 96 గదుల్లో 192 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఈ బ్లాకులు విద్యుత్, ప్లంబింగ్, న్యూ వైరింగ్ వైట్ వాష్, ఫ్లోరింగ్ తదితర మరమ్మతులు చేశారు. అలాగా ఎన్.బి. బ్లాకులో 120 గదులు ఉండగా 80 గదుల్లో 320 మంది విద్యార్థులు ఉంటున్నారు. మరో 40 రూముల్లో 120 మంది విద్యార్తులు ఉంటున్నారు. పి.జి.బ్లాకులో 58 రూములల్లో 232 మంది ఉంటున్నారు. ఎంటీ బ్లాకు 38 గదుల్లో 162 మంది విద్యార్థులు ఉంటున్నారు. మేజర్ పనులు పీజీ బ్లాకులో మేజర్ పనులు పూర్తికాగా మిగిలిన బ్లాకుల్లో టైల్స్ ఏర్పాటు, డైనింగ్ హాల్, వైట్ వాష్, ఇన్వెర్టర్ల ఏర్పాటు పూర్తిగా మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి అభినందనలు **– ప్రొఫెసర్ కె.దుర్గారాణి, చీఫ్ వార్డెన్,**























## మహిళా హాస్టళ్ల మరమ్మతులు



ఏయూ చీఫ్ ఇంజినీర్ ఆర్.శంకరరావు

ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ మహిళా వసతి గృహం నాడు నేడు లో భాగంగా మరమ్మతులు చేపట్టడం జరిగింది. శిథిలావస్తకు చేరుకున్న నాలుగు బ్లాకులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టామని ఏయూ చీఫ్ ఇంజినీర్ ఆర్ శంకరరావు తెలిపారు. మరమ్మతలు చేపట్టిన అనంతరం ఈ వసతి గృహాల విలువ రూ.15కోట్లకు పెరిగిందని వివరిం చారు. ఈ మరమ్మతులతో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతి లభిస్తుందని తెలిపారు.





# జాతీయ స్థాయిలో ఏయూ విద్యార్థుల ప్రతిభ

## విద్యార్థులను అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, జూన్ :** ఆండిసిప్లినరీ సైన్సెస్‌లో ప్రయోగశాల శిక్షణకు నేషనల్ లేండ్ ప్రవేశ పరీక్షలకు ఆంధ్రవిశ్వ విద్యాలయం నుండి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల ది సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ అప్లైడ్ బయోలాజికల్ సైన్స్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ టికాబ్స్ సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు జి.దివ్య, కె.అయ్యప్ప, టి.రమ్య, ఐ శ్రీదేవి అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో విద్యార్థులను అభినందించారు.

వీరితో పాటు టికాబ్స్-ఇ లేబొరేటరీలో 20 మంది వివిధ విభాగాల్లో పి.జి. చదువుతున్న 20మంది విద్యార్థులు ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించారు. పది విభాగాలకు చెందిన విద్యార్థులు 50కి పైగా టికాబ్స్ ఇ నిర్వహిస్తున్న ప్రాజెక్టులలో పనిచేస్తున్నారు. డాక్టర్ ఏడేది రవికిరణ్, తన బృందాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అభినందించారు. గత ఏడాది ఏయూ జువాలజీ విభాగంలో తమ సంస్థకు సంబంధించిన అనుబంధ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వర్సిటీ అధికారులు అందించిన సహకారంతో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పించడం సాధ్య పడుతుందని డాక్టర్ ఎ. రవికిరణ్ పేర్కొన్నారు.



నేను ఆంధ్రా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ జువాలజీ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుతున్నాను. ఇటీవల నేను టీకేబ్స్ -ఇ ఆలిండియాలో నిర్వహించిన రామభాణం స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యాను. వర్సిటీ అధికారులు ప్రోత్సాహంతో నాకు ఈ అవకాశం లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, డాక్టర్ వై రవికిరణ్‌కు నా కృతజ్ఞతలు

**-టి.రమ్య, ఎమ్మెస్సీ, ప్రథమ సంవత్సరం**



రామబాణం స్కాలర్‌షిప్‌నకు టీకేబ్స్ -ఇ ఎంపిక కావడం నా అదృష్ణం. అద్యాపకుల ప్రోత్సాహంతోనే స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యాను. ముఖ్యంగా డాక్టర్ రవికిరణ్ బోధనల వలనే నాకు ఈ స్కాలర్ షిప్ లభించింది. నాపరిశోధన వృత్తికి మార్గం సుగమం చేస్తుంది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచనలు, మాకెంతో ఉపయోగపడ్డాయి.

**-శ్రీవిద్య, ఎంఎస్‌సీ , విద్యార్థి**



రామభాణం స్కాలర్ షిప్‌నకు ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉంది. సైంటిఫిక్ రీసర్చ్ రంగంలో రాణించేందుకు ఇదో అద్భుతమైన అవకాశం. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, టీ క్యాబ్స్-ఇ వ్యవస్థాపకుడు డాక్టర్ రవికిరణ్‌కు కృతజ్ఞతలు . వర్సిటీ అధికారులు ప్రోత్సాహంతో నాకు ఈ అవకాశం లభించింది.

**-జి.దివ్యశ్రీ, ఎమ్మెస్సీ, ప్రథమ సంవత్సరం**



ఆంధ్రా యూనివిర్సటీలో కాలేజ్ ఆఫ్ ఫార్మా సూటికల్ సైన్సెస్‌లో ఫార్మసీ చేస్తున్నాను. ఏయూలో సీటు రావడం నాకు అదృష్టం. టి.కాబ్స్-ఇ సంస్థ ఉచితంగా ఇంటర్న్‌షిప్ అవకారశం అందించడం వలన స్కాలర్‌షిప్ పొందే అవకాశం వచ్చింది. భవిష్యత్తులో పరిశోధనకు ఈ స్కాలర్‌షిప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. డార్టర్ ఎస్. రవికిరణ్, వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు

**-కె. అయ్యప్ప ధనరాజు, ఫార్మసీ విద్యార్థి**










# ఉత్సాహంగా... ఉల్లాసంగా..!

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి







ఏయూ న్యూస్, జూన్ : ఏయూ క్రీడా మైదానంలో సౌత్ జోన్ ఇంర్ యూనివర్సిటీ మహిళల క్రికెట్ పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గ్రాడ్యుయేట్ కోర్సు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని స్పోర్ట్స్ బోర్డుకు సూచించారు. క్రీడల్లో గ్రాడ్యుయేట్ కోర్సు వలన మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే కోర్సులను ఎంపిక చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్, హెచ్ఓడి డాక్టర్ ఎ.పల్లవిలకు సూచించారు. వచ్చపే ఏడాది నుండి క్రీడాకారులకు ఇచ్చే డీపే పెంపు చేస్తున్నామని, ఇప్పటికే స్పోర్ట్స్ బోర్డు సమావే శంలో తీర్మానించినట్లు తెలిపారు. డీపే పెంచ డం వలన క్రీడాకా రులు ఇతర రాష్ట్రాలకు వెళ్లే సమయంలో ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి కారణం కూడా ఉందన్నారు. గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామని, గత ఏడాది యువత 422 జట్లు పాల్గొన్నాయని, ఈ ఏడాది 522 జట్లు పాల్గొన్నాయని, ఈ రెండు సంవత్సరాలు ఈ పోటీలను ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపీ విజయసాయిరెడ్డి సహకారంతో వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఈ ఏడాది ఎంపీ విజయసాయిరెడ్డి మహిళలకు కూడా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలని ప్రతిపాదించారని, ఈ మేరకు క్రికెట్ పోటీల్లో మహిళలను ప్రోత్సహించినట్లవుతుందని పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు మెడల్స్ సాధించిన క్రీడాకారులకు నగదు బహుమతి కూడా అందిస్తామని తెలిపారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరైన క్రీడాకారులు వర్సిటీలోని అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. జూన్ 12 నుండి 16 వరకూ ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఇంతకు ముందు కూడా పురుషులు, మహిళల విభాగంలో యూనివర్సిటీ క్రికెట్ పోటీలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అడ్ స్పోర్ట్స్ అండ్ సైన్సెస్ ఆచార్య ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ ఇక్కడ ప్రతిభ సాధించి, వరుసగా నాలుగు స్థానాల్లో నిలిచిన క్రీడాజట్లు ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌కు క్వాలిఫై అవుతారన్నారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ప్రోత్సాహంతో ఈ పోటీలు నిర్వహించగలుగు తున్నామన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ షారోన్ రాజు, అకాడమిక్ స్టాఫ్ కళాశాల డైరెక్టర్ ఆచార్య ఎన్ఏడీ పాల్, డాక్టర్ శాంతారావు,

ఏయూ వ్యాయామ విద్యా విభాగం సిబ్బంది డాక్టర్ కృష్ణారెడ్డి డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ వాసుదేవ రాజు, డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ, డాక్టర్ వీఎస్ కృష్ణాకలాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ఎల్.బి. కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ యుగంధర్, వ్యాయామ విద్యా విభాగం పరిశోధకులు, క్రీడాకారలు, సిబ్బంది, వివిధ రాష్ట్రాల జట్టు మేనేజర్లు కోచ్‌లు పాల్గొన్నారు.

### లాంఛనంగా పోటీలు ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల క్రికెట్ పోటీలను వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రారంభించారు. ముందుగా ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేశారు. బ్యాటింగ్ చేసి, క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.

# అల్లూరి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



## పాల్గొన్న వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన సెంటర్ ఫర్ అల్లూరి సీతారామరాజు హిస్టరీ, ట్రైబల్ స్టడీస్ కేంద్రం ఆధ్వర్యం లో ఏర్పాటు చేస్తున్న మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు విగ్రహ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూజా కార్యక్రమాలతో దీనిని ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య ఏ.క్రిష్ణమంజరి పవార్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయ లక్ష్మి, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహించాలి

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయ్

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ పౌరుడు భాధ్యతతో వ్యవహరించాలని, ప్రస్తుతం మానవాళి మేల్కొనకపోతే వాతావరణం మరింత వేడెక్కి అనేక భౌగోళిక సమస్యలు ఉత్పన్నం కానున్నాయని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయి అన్నారు. ఈ రోజు ఆంధ్ర యూనివర్సిటీ లో యుజిసి హ్యూమన్ రిసోర్స్ సెంటర్లో వివిధ యూనివర్సిటీలు





,డిగ్రీ కాలేజీలకు వారం పాటు నిర్వహిస్తున్న ఎన్విరాన్మెంట్ సైన్సెస్ శిక్షణ తరగతుల్లో కీలక ప్రసంగం చేశారు. యూనివర్సిటీ అధ్యాపకులు పర్యావరణ సమస్యలను తమ తమ సబ్జెక్టల వారిగా తాము పరిశీలించి, ఇంటర్ డిసిప్లినరీ పద్ధతిలో విద్యార్థులచే ప్రోజెక్టులు, పరిశోధనలు చేపట్టాలని అన్నారు. ఒకప్పటి దట్టమైన ఆటవీప్రాంతాలు వేగరంగా అదృశ్యమవుతున్నాయని, ప్రకృతి సహజవనరులు కాపాడుకుంటూనే పారిశ్రామికంగా వృద్ధి చెందవచ్చని అన్నారు. ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాల విషయంలో అవి మరింత చేరువయ్యేవిధంగా పరిశీలన, పరిశోధానాంశాలుగా విద్యార్థులకు సామాజిక ప్రాజెక్టులుగా ఇవ్వాలని సోదాహరణం వివరించారు. కార్యక్రమానికి ఏ.యూ. హ్యూమన్ రిసోర్స్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ ఏ డి పాల్ అధ్యక్షత వహించారు. తదనంతరం లజపతిరాయిని ట్రైనీలందరు సన్మానించారు. తర్వాత ఏయూ ప్రాంగణంలో శిక్షణలోఉన్న అధ్యాపకులుచెట్లునాటారు

# దూర విద్యా కేంద్రం వారాంతపు తరగతులు ప్రారంభం



ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న ఎంబీఏ, ఎం కామ్, ఎస్ హెచ్ ఆర్ ఎం కోర్సుల వారాంతపు తరగతులు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వీ కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై తరగతులను ప్రారంభించారు. ఉద్యోగాలు చేస్తూ తమ విద్యార్హతను పెంచుకోవడానికి దూరవిద్య ఒక మార్గాన్ని చూపుతోందని తెలిపారు. రాజీపడని బోధన విధానాలతో ఏయు కోర్సుల నిర్వహణ చేస్తోందని తెలిపారు. ఏయూ నుంచి ఉన్నత విద్యను పొందడం ఎంతో గర్వకారణమన్నారు. వారాంతపు

## తరగతులు పరిశీలించిన రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్

తరగతులను సద్వినియోగం చేసుకుంటూ నిపుణులైన ఆచార్యుల బోధన అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దూర విద్యా కేంద్రం సంచాలకులు ఆచార్య కె విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



# 15న గాన గంధర్వుల సుమధుర గీతాలు

## పోస్టర్ ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, జూన్ :** : ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అసోసియేషన్ 29 వ వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 15 వ తేదీన గాన గంధర్వుల సుమధుర గీతాలాపన శీర్షికన నిర్వహిస్తున్న సినీ సంగీత విభావరి జయప్రదం చేయాలని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఉపకుల పతి ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి సంభందించిన గోడపత్రిక ను సోమవారం సాయంత్రం ఏయు లోని వీసీ చాంబర్ లో ప్రసాద రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈనెల 15 న సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ లోని విశాఖ పౌర గ్రంధాలయం గాన గంధర్వుల సుమధుర గీతాలాపన పేరిట జరిగే సంగీత విభావరిలో ఘంటసాల, ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, వి. రామ కృష్ణ, కె జె జేసుదాసు గానం చేసిన చిత్ర గీతాలను కె ఎస్ ప్రకాశరావు, వి కె. రాజు, జి. రామ కృష్ణ, ఎం. త్రినాధరావు, కె. భాగ్య లక్ష్మి, సీవీ రాజేశ్వరి, ఎం. రమణి, కె. జాస్మిన్, డా. కృష్ణ హారిక లు ఆలపిస్తారని అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమీషనర్ డా. జి. లక్ష్మిశ, సెంచూరియన్ విశ్వ విద్యాలయ వీసీ డా.జి.ఎస్.ఎన్. రాజు, పైడా కాలేజీస్ అధినేత పైడా కృష్ణ ప్రసాద్ తదితరులు హాజరవుతారని తిరుమలరావు అన్నారు. ఎటువంటి ప్రవేశ రుసుం లేవని ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు కొణతాల రాజు, కళా సంస్థల ప్రతినిధుల జెఎంఆర్ నెహ్రూ, కాళ్లూరి సూర్య ప్రకాశ రావు పాల్గొన్నారు.

# చైతన్య డిగ్రీ కాలేజి విద్యార్థులకు రిజిస్ట్రార్ అభినందనలు



ఏయూ న్యూస్ జూన్ : ఆంధ్రా యూనివర్సిటీ ఎఫిలియేటెడ్ కాలేజి చైతన్య డిగ్రీ, పీజీ కాలేజి విద్యార్థులు బీబీఎ, బిఎస్సీ ప్రతిభ సాదించిన విద్యార్థులను రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అభినందించారు. సిహెచ్ వి జయదుర్గ, పి.భావన బిబిఎ లో యూనివర్శిటీ ద్వితీయ ర్యాంకు సాధించారు. బీకాం ఒకేషనల్‌లో ఎ స్ . లత యూనివర్సిటీ పథ్రమ ర్యాంకు, బీఎస్‌సీలో ఎ వినిత యూనివర్శిటీ ద్వితీయ ర్యాంకు సాధించారు. వీరిని రిజిస్ట్రార్ ఆచార్య వి . కృష్ణమోహన్ ఆయన చాంబర్లో అభినందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర మహాలక్ష్మి , కరస్పాండెంట్ జి విజయలక్ష్మి పాల్గొన్నారు .

# తగినన్ని మొక్కలు లేకపోవడమే ఎండల తీవ్రతకు కారణం

## పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్





**ఏయూ న్యూస్, జూన్ :** తగినన్ని మొక్కలు లేకపోవడం వలనే ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి ఎండలు మండిపోతున్నాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 13న మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సిరిపురం క్వార్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 13న సిరిపురం క్వార్టర్స్, పార్కు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ సమతుల్యతకు మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిన సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఐఎస్‌హెచ్ఆర్ఇ అధ్యక్షుడు యాసిన్ మాట్లాడుతూ సిరిపురం కార్టర్స్‌లోని పార్కు అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సిరిపురం క్వార్టర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఖాజా మాట్లాడుతూ క్వార్టర్స్ నందు పచ్చదనానికి అందరం కలసి కట్టుగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్రా యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ మంజు, రత్నం, క్వార్టర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వల్లీ శ్రీను, డాక్టర్ దీనబంధు, మౌలానా అబుల్ కలాం ట్రస్టు వైస్ ఛైర్మన్ చిష్టీ బాబు, ట్రస్టీ డాక్టర్ కాలేషా బేగం తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుత పౌరులుగా

# రాష్ట్ర యువత ఎదగాలి



మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో సంక్షేమం ప్రజల ముగింటకు చేరువ య్యింద న్నారు. దీనిపై ప్రజల అభిప్రా యాలు, ఆలో చనలు తెలుసు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బాధ్యతను విద్యార్థు లు నిర్వర్తిస్తూ, సమాజంతో కలసి పనిచేయడం సాధ్యపడుతుం దన్నారు. చదవుతో పాటు సంస్కారం, సామాజి క స్పృహను విద్యార్థుల్లో పెంపొందిం చాల్సిన అవసరం ఉంద న్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విదేశాల లో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పాఠశా ల స్థాయి నుంచి భాగంగా ఉంటుంద న్నారు. ప్రత్యక్షంగా నేర్చు కునే అవకా శం దీనితో కలుగుతుం దన్నారు. దేశంలో తొలిసారిగా ఒక వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకా రం చుట్టిందని, దీనిని విజయవతం చేయాలన్నారు. సమాజంలకోసం సానుకూలంగా ఆలోచించే తత్వం విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. ప్రత్యక్ష పరిశీలన, పరిజ్ఞానం, అవగా హన ఏర్పడు తుందన్నారు. ప్రజల సంతోషం కోసం ఆలోచించే రాష్ట్ర ముఖ్య మంత్రిగా వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, బిసిడిఇ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్,బిసిడిఇ సెక్రటరీ, సిఇఓ ఆచార్య ఎం.ఎల్.ఎస్ దేవ్ కుమార్, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, విశ్రాంత ఆచార్యు లు కె.శ్రీరామ మూర్తి, హెచ్.లజపతి రాయ్, అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్.పుల్లారావు ప్రసంగిం చారు. ఆచార్యులు పాల్గొన్నారు.

# ఈనెల 23న ఐపీఏటీ-2021-22 జాతీయ వెబినార్

### బ్రోచర్ ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఫార్మాసూటి కల్ సైన్స్ ఆధ్వర్యంలో నేషనల్ వెబినా ర్ ఈ నెల 23న నిర్వహించనున్నారు. ఈ మేరకు బ్రోచర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. నేషనల్ వెబినార్ సిరీస్ ఇండస్ట్రియల్ ఎప్రోచ్-ఫార్మా సూటికల్ ఎనాలిటికల్ టెక్నిక్స్ (ఐపీఏటీ) వెబినార్ నిర్వహించను న్నారు. ఈ వెబినార్ ఏయూ కాలేజి ఆఫ్ ఫార్మసూటికల్ సైన్స్ ప్రొఫెసర్ బి. సుబ్బారావు ఆడిటోరియంలో నిర్వహిం చనున్నట్లు ఏయూ ఈసీ మెంబర్ డాక్టర్ ఏకెఎం పవార్ తెలిపారు. ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ ఏడాది ఇది 12వ సెమినార్ అని తెలిపారు. ముఖ్య అతిథిగా ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పాల్గొని సదస్సును ప్రారంభిస్తారన్నారు. ముఖ్య వ్యక్తులుగా ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# తెలుగు విభాగం ఆధ్వర్యంలో శ్రమదానం



**ఏయూ న్యూస్, జూన్ :** పరిసరాల పరిశు భ్రత కార్యక్రమంలో భాగంగా తెలుగు విభాగం నందు విద్యార్థులు అధ్యాపకులు శ్రమదానం చేసి, తుప్పలు తొలగించారు. తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరిసరాలను మనం బాగుచేసు కుంటే మనం ఆరోగ్యంగా జీవించగలమని ముఖ్యంగా విద్యార్థులకు దేవుడి చ్చిన గొప్పవరం శ్రమించేతత్వ మని ఆ శక్తి దేశాభివృద్ధికి దోహ ద పడుతుందని అందుకే దేశ భవిష్యత్ యువతపై ఉందని తెలియజేసారు.

శ్రమైకజీవన సౌందర్యా నికి సమానమైనది లేనేలేదని శ్రీశ్రీ లాంటి వారు తెలియజేయటం వెనుకనున్న అంతరార్థం కూడ అదేనని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డా బూసి వెంకటస్వామి,డా కె రత్నశేఖర్ మరియు విద్యా ర్థులు టి ఉదయలక్ష్మి,యస్ మౌనిక,జి బాబ్జీ,కె అనిల్ కుమార్ ,వి నాగేంద్ర ,కె కోటేశ్వరరావు,కె సందీప్ ,వి జగదీష్ ,వి రామకృష్ణ పాల్గొన్నారు.

## వాటర్‌మేనేజ్‌మెంట్‌పై వ్యాసరచన పోటీలు



**ఏయూ న్యూస్, జూన్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శోభశ్రీ పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని బిఇడి విద్యార్థులకు వాటర్ మేనేజ్‌మెంట్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఐఏఎస్ఇ టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరుస్తున్న రెక్టార్ ఆచార్య కె.సమత



సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల క్రికెట్ పోటీలలో మూడో రోజు మ్యాచ్‌ను ప్రారంభించి క్రీడాకారులను అభినందించిన ఫార్మర్ ఆంధ్రా రంజీ కెప్టెన్, సౌత్ జోన్ ప్లేయర్ మెంబర్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ ఆర్.వి.ఎస్.ప్రసాదర్



నన్నయ యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీ జట్ల మధ్య పోటీలు ప్రారంభించిన ప్రిన్సిపాల్ ఆచార్య కె.రాజేంద్రకర్మార్కర్



క్రీడాకారులను అభినందిస్తున్న ఏయూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహమ్మద్ ఖాన్, డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్



ఎస్.కె.యూనివర్సిటీ, మంగుళూరు యూనివర్సిటీ జట్లను అభినందిస్తున్న ఏఎంసీ స్పోర్ట్స్ బోర్డు వైస్ ప్రెసిడెంట్, విశాఖ చెస్ట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డీవీఆర్ సునీల్ కుమార్, ఏఎంసీ పీడీ పాత్రుడు,డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్



క్రీడాకారులను అభినందించిన ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఈసీ మెంబర్ ప్రొఫెసర్ టి. శోభశ్రీ, ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్, విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, యర్రా శ్రీనివాసరావు



బీసీడీఈ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి క్రీడాకారులను పరిచయం చేస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె. సమత



బీసీడీఈ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌కు ఏయూ జ్ఞాపిక అందించి సత్కరిస్తున్న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



క్రీడాకారులను ఏయూ జ్ఞాపికతో సత్కరిస్తున్న రెక్టార్ ఆచార్య కె.సమత

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422